

# విముక్తుడు

**-ఈశ్వర్**

మసక మసకగా చీకటితెరలు వెలుతురు స్థానాన్ని ఆక్రమించుకొంటున్నాయి.

కేశవులు ఒద్దికంగా లేచి కూర్చున్నాడు.

దోమలు లయబద్ధంగా సంగీతాన్ని ఆలపిస్తున్నాయి.

మళ్ళా అలాగే వారగిలబడ్డాడు.

మౌనంగా కళ్ళు మూసుకున్నాడు.

"మాయాసంసారం తమ్ముడూ... నీ మదిలో తెలిసుకొని మసలుకు తమ్ముడూ. . ." దూరంగా ఎవరో పాడుతున్నారు.

"అలలా.... అల్లా........ నాలాగ... గోదారి గట్టుందీ, గట్టు మీనా చెట్టుందీ, చెట్టుకొమ్మన పిట్టుందీ, పిట్టమనసులో ఏముందీ... ఊ... ఊ..."

పాపం.. ఎవరో బాగానే పాడుతున్నాడు. వాడి కింకా బ్రతుకు వంట బట్టినట్టు లేదు.

"చెట్టుకొమ్మన పిట్టుందీ..."

"పిట్ట..."

కనకం అతని మనసులో కదలాడింది.

కనకం... చెట్టుకొమ్మన పిట్ట... ఆలోచనల గాలి... జోరుగా వీచింది.

* * *

ఆ రోజు తన బస్తీ కొట్టుకోసం పక్కనే ఉన్న వెంకటగిరి టౌను కెళ్ళి సరుకులవీ కొనుక్కుని సైకిల్‌మీద గ్రామానికి తిరిగి వస్తున్నాడు కేశవులు.

పచ్చని పొలాలను పలకరిస్తూ వస్తున్న పల్లెటి గాలి, పక్షుల కిలకిలా రావాలు ఆ సంధ్యాసౌందర్యాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి.

గతుకుల రోడ్డులోంచి సైకిల్ గ్రామం పొలిమేరలలోకి చేరుకుంది.

ఊరి బయట చెరువుమీద నుండి ఒక కొంగలగుంపు అందంగా ముందుకు పోతూంది.

దాహం తీర్చుకోవా లనుకున్నాడు కేశవులు. సైకిల్ దిగి స్టాండ్ వేస్తుండగా దూరంగా కేకలు వినిపించాయి. అతనికి కొంత దూరంలో ఇద్దరు రస్తాయిలు బిందెలతో చెరువు వైపుగా వస్తూ ఆ కేకలకు గాభరాపడిపోయారు.

వాళ్ళకు కొంత దూరంలో ఆకాశాన్నంటుతూ ఉన్న దూళి, అందులోంచి ఒక భయంకరమైన రంకె విన వచ్చింది.

ఆ రంకె వినగానే ఒక యువతి గట్టిగా అరుచుకొంటూ పక్కకు పారిపోయింది.

ఆమె పక్కనున్న స్త్రీ మాత్రం, తీవ్రమైన భయాందోళనతో ఎటూ వెళ్ళడానికి కాళ్ళురాక అలాగే నిలుచుండి పోయింది.

కేశవులు రానున్న ప్రమాదాన్ని గుర్తించాడు.

రోడ్డంతా కమ్ముకొన్న దుమ్ములో ఏమీ సరిగ్గా కనిపించడం లేదు.

మొండిధైర్యంతో కేశవులు అటు వైపు పరిగెత్తాడు. ఇంకోసారి గుండె లవిసిపోయేలా రంకె వినిపించింది.

ఒక్కసారిగా కేశవులు ఆమెను వాటేసుకొని, ఆ విసురుకు రోడ్డుపక్కనే ఉన్న చెట్టు దగ్గర పల్లంలో పడటం చెట్టుమీదుగా దూసుకుంటూ పిచ్చెక్కిన ఆ ఆంబోతు ముందుకు పోవడం అకస్మాత్తుగా ఏర్పడిన ఆ సంఘటనకి ఆమె కెవ్వున కేకవేయడం ఒకేసారి జరిగాయి.

"దెబ్బ తగిలిందా!" తన చేతుల నుండి, మోకాళ్ళనుండి కారుతున్న




రక్తాన్ని తుడుచుకుంటూ అడిగాడు కేశవులు.

ఆమె కేశవులుపైన పడటం వలన దెబ్బేమీ తగలలేదు. అయినా ఇంకా ఆమెకు భయం మాత్రం వదలలేదు.

"భయపడకు. అంబోతెప్పుడో పోయింది" అన్నాడతను పైకి లేవబోతూ.

"అమ్మా!" అన్నాడు బాధగా.

"అయ్యో, పెద్ద దెబ్బ తగిలినట్టుందే!" లోలోపల కలవరపడుతూ ఆమె కాస్త తేరుకొని ఆత్రంగా అతని వైపు చూసింది.

మోకాలిదగ్గిర అతని తెల్లపైజామాపై ఎర్రని రక్తం పెద్దమచ్చలా ఉంది.

ఎప్పుడో బస్తీలో తను చూసిన తెలుగు సినిమాలోని 'హీరోయిన్'లా పైటచెంగు చించి చేతిదెబ్బకు కట్టు కడుతుందనుకున్నాడు కేశవులు, ఆమె వైపే చూస్తూ.

ఆమె అలా కట్టలేదు. కాని కేశవులు [illegible] పట్టుకుంది.

జారిపోయిన పమిట స్థానంలో కొట్టుకొంటున్న [illegible] ముడుచుకుంటూ ఆమె [illegible] పమిటే కప్పుకొంది.

తానైనా హీరోలా ఆమెను పైకి లేవదీద్దామనుకొనేటప్పటికే ఆమె లేచి [illegible] దిక్కులా చూడసాగింది.

కేశవులు మోచెయ్యి రుద్దుకోసాగాడు.

"ఎవరమ్మాయివి నువ్వు?" అతను దెబ్బలు మరిచిపోవడానికి ప్రయత్నించసాగాడు.

"కామందు బసవారెడ్డి కూతుర్ని."

దూరంగా పడిపోయిన బిందెను తీసుకు వచ్చి ఆమెకిచ్చాడు.

"సమయానికి వచ్చి రక్షించారు... లేకపోతే..." మాటలు రాక ఆమె అలాగే తల వంచుకొంది.

"ఫరవాలేదు... ఇంకా భయం వదలలేదు కాబోలు ... ఇంటికి వెళ్ళు." అతని కంఠంలో అధికారం ఆమెకు మధురంగా వినిపించింది.

"ఏమేవ్ కనకం?" ఇందాకా కనబడిన అమ్మాయి, కేకవేస్తూ వీళ్ళిద్దర్నీ చూసి, అల్లంత దూరంలో ఆగిపోయింది.

'కనకం.' గొణుక్కుంటూ పైకి అనేశాడు కేశవులు.

అవునన్నట్లుగా తల ఆడిస్తూ, వస్తానన్నట్లు చూసి ఆమెను కలుసుకోవడానికి వెళ్ళింది.

ఆమె చూపులో చాలా మత్తున్నట్లని పించింది కేశవులుకు. బట్టలు దులుపుకొంటూ తన సైకిల్ వేపుగా వెళ్ళాడు.

అతనికి నీళ్ళు తాగాలనిపించలేదు.

కొంతదూరం సైకిల్ నడిపించుకొంటూ వెళ్ళి వెనక్కి తిరిగాడు. వాళ్ళిద్దరూ నీళ్ళబిందెలతో వస్తున్నారు. తనని గురించే ఏదో చెబుతున్నట్లుంది. కేశవులును చూసి నవ్వింది కనకం.

* * *

మరునాడు ఉదయం మామూలుగా బడ్డీకొట్టు తెరిచి కూర్చున్నాడు కేశవులు. అప్పటికి సూర్యోదయం అయింది. ఎవరి పనుల్లో వాళ్ళు సందడిగా ఉన్నారు.

సిగరెట్టుపెట్టెలు సర్దుతున్నాడు కేశవులు. దూరంగా గజ్జలు ఘల్లు ఘల్లుమన్న శబ్దం దగ్గిరికి వస్తూంది.

అది అతను సహజంగా రోజూ వినేదే. పల్లెపడుచులు ఉదయాన్నే ఊరి బయట చెరువు దగ్గిరికి నీళ్ళకోసం వెళుతూంటారు ఒకళ్ళనొకళ్ళు ఎకసెక్కాలాడుకొంటూ. నవ్వుతూ, తుళ్ళుతూ వెళుతూండేవాళ్ళలో పరువంతో ఉరకలువేసే పడుచులూ, పరువంలోని రుచి చూసిన పడతులూ, వాళ్ళ మాటలు అర్థంకాక ఆసక్తితో వింటూ ఉండే పసివాళ్ళుకూడా ఉంటారు.

ఆ రోజెందుకో అటువైపు చూడాలని పించింది కేశవులుకు. చూశాడు. చివరగా

'తనది' అనుకున్నది కూడా ఒక్కొక్కసారి 'భ్రమే' అవుతుంది. న్యాయస్థానపు ధర్మకాటాలో డిఫెన్స్ బరువు చాలనపుడు, చేయని నేరానికి సైతం శిక్ష అనుభవించవలసిందే. కానీ, మనస్సాక్షిని కాస్త స్వార్థానికి ఉపయోగిస్తేనో, ఒక్క క్షణం తాను 'నేను' కాననుకుంటేనో... జీవితంలో ఎంత మార్పు వస్తుంది. అదృష్టం తిరగబడితే దురదృష్టమే!!

వస్తున్నది... అవును... ఆమె... కనకం... "కామందు బసవారెడ్డి కూతురు."

అతనివేపే చూస్తూంది.

'నిన్నటికంటే ఎంత అందంగా [illegible]! అందమంతా ఆమె పెదాల్లో, బుగ్గల్లోనే ఉంది' అనుకున్నాడు. చిందరవందరగా ఆమె నుదుటిపై పడుతున్న ముంగురులు

ఆమె నుదుటికి మరింత అందాన్ని చేకూరుస్తున్నాయి.

ఆమె బిందె ఇంకో చేతికి మార్చుకుంది. సన్నగా నవ్వింది. అతనూ నవ్వాడు. ఆమె అందరితోపాటు ముందుకు వెళ్ళిపోయింది. ఆమె నడకలోని ఒయ్యారాన్ని చూస్తున్నాడతను.

"ఏం కేశవులూ, మన లోకంలో ఉన్నట్లు లేదే?"

ఎదురుగా వెంకట్రావు తన వంకే చూస్తున్నాడు.

అతను నవ్వుకొని సిగరెట్టు పెట్టె ఇచ్చాడు వెంకట్రావుకు.

"దీంతో ఎంతయింది, కేశవులూ?"

పుస్తకం చూసి "ఇరవై రూపాయల ఏభై ఆరు పైసలు" అన్నాడు కేశవులు.

వెంకట్రావును డబ్బిచ్చి తీరాలని కేశవులు అడగలేడు. కారణం వెంకట్రావుపై అతను మనసులో దాచుకున్న అభిమానమే. వెంకట్రావు జగన్నాథపురంలోని పంచాయతీ బోర్డు స్కూలుకు ఉపాధ్యాయుడుగా వచ్చాడు. [illegible] యువకుడు. పట్టుదల కలవాడు. పాఠాలు పిల్లలకే కాదు, అజ్ఞానంలో పడి ఉన్న అమాయకులకు కూడా చెప్పడం ప్రారంభించాడు. దేశంలో ఎక్కడ చూసినా అయోమయం. అశాంతి పెరిగిపోవడానికి కారణం ప్రజల్లోని అవిద్యే అని అతని నమ్మకం. ఉద్యోగరీత్యా అతని బాధ్యత కాకపోయినప్పటికీ రాత్రిపాఠశాలను ఆరంభించి కూలిజనానికి, రైతాంగానికి వాళ్ళు ఊహించని రీతిలో కొత్త కొత్త విషయాలు చెబుతూ వాళ్ళలో నూతన ఉత్తేజం కలిగించసాగాడు. వాళ్ళల్లో చైతన్యం రాసాగింది. తమ కిన్నాళ్ళూ ఏదో అన్యాయం జరిగిపోతూందని వాళ్ళు గ్రహించసాగారు. ఫలితంగా కామందుల గుండెల్లో రాయి పడింది. మోతుబరులు, పెత్తందార్లు అంతా సమావేశమయ్యారు. తీవ్రమైన ప్రయత్నాలు జరిగాయి. ఫలితంగా వెంకట్రావుకు ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వచ్చింది. అతను చలించలేదు. జీవితంలో అదే అతను ఎక్కవలసిన తొలిమెట్టు. ఎక్కడికి వెళ్ళినా అలాంటి వాతావరణమే ఉండవచ్చు. అందుకనే జంకూ గొంకూ లేకుండా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి తన కార్యక్రమంలో మరో అడుగు ముందుకు వేశాడు.

ఇప్పు డతను కామందుల కబంధ హస్తాల్లో పడి నలుగుతూ ఉన్న కూలి జనానికి నాయకత్వం వహించి కొత్త దారుల్లో వాళ్ళకు నూతన ప్రపంచాన్ని [illegible] అనే తాటిమీద [illegible] వాళ్ళ సుఖజీవన [illegible] పాటుపడుతున్నాడు. బంజరు భూముల్లోంచి బంగారాన్ని పండింపజేస్తున్నాడు. బాంకులవద్దనుండి, కో-ఆపరేటివ్ సొసైటీలనుండి కూలిరైతులకు అవసరమయ్యే విధంగా సహాయం లభ్యమయేలా చూసి, పెట్టుబడిదారుల గుత్తలాభాలకు, పెత్తందారీ విధానానికి సమాధి కడుతున్నాడు.

అలాగే అతనికి ఎవరూ దిక్కులేరు. అయితే అమాయక జనానికి అతడే దిక్కు.

"కేశవులూ, డబ్బివ్వాలనే నేనూ ప్రయత్నిస్తున్నాను." నిశ్శబ్దాన్ని అతను అర్థం చేసుకున్నాడు.

"వెంకట్రావుగారూ, మీరు ఆ విషయమై. . . ఏమీ. . . మనసులో. . . పెట్టుకోకండి. మీకు వీలైనప్పుడే ఇవ్వండి."

వెంకట్రావు సిగరెట్టు వెలిగించాడు. పొడుగ్గా, బక్కగా, బలహీనంగా కనిపించే అతనిలో ఎంతో శక్తి ఉందనిపించింది కేశవులుకు.

తానూ . . . ఏదో అంటే అంటని చదువు చదివాడు కాని. . . లేకపోతే. . . అతనితోపాటు ఉపన్యాసాలూ. . . అవీ ఇచ్చి. . .

"అన్నట్లు, వెంకట్రావుగారూ, ఉత్తరాన ఉన్న ఆ బంజరుభూమి సంగతి ఎంతవరకు తీసుకువచ్చారు?" కేశవులు యథాలాపంగా అడిగాడు.

వెంకట్రావు నిట్టూర్చాడు.

"నేను చేస్తున్నది మంచి పని అని అందరూ పైకి అంటున్నా ఆ కామందులు మాత్రం నాపై కక్ష కట్టారు, కేశవులూ . . . ప్రతీ పనికి ఏవేవో ఆటంకాలు కలిగిస్తున్నారు. ఆ భూమిని సాగుచేయించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తే, నీటిని మళ్ళించే దగ్గిర ఆ బసవారెడ్డి గొడవ చేయిస్తున్నాడు."

బసవారెడ్డి పేరు వినగానే కేశవులు ఉలిక్కిపడ్డాడు.


గజ్జల శబ్దం దూరంగా మళ్ళీ వినబడింది.

కేశవులు దృష్టి అటువైపే మరలింది.

వాళ్ళ గుంపే. . . చివరగా. . . ఆమె. . . కనకం. . . నీళ్ళతో. . . మెల్లగా. . . ఒయ్యారంగా. . .

నిండుకుండలాంటి యౌవనం. . . నీళ్ళలో తడుస్తూ. . . ఎండలో మెరుస్తూ అతని కళ్ళల్లోకి ప్రతిబింబించింది.

ఆమె తొణకలేదు. బెణకలేదు. మళ్ళీ తనను చూసి అలవోకగా నవ్వింది. కేశవులు కలవరపడ్డాడు.



జంట

ఫోటో—ఆర్. బి. షిండే (కొల్హాపూర్)

వెంకట్రావు గమనించినట్లు చిరునవ్వు నవ్వాడు.

"ఎవరు" అన్నాడు వెంకట్రావు, రెండవ సిగరెట్టు వెలిగిస్తూ.

"కామందు బసవారెడ్డి కూతురు కనకం" అన్నాడు కేశవులు కాస్త సిగ్గుపడుతూ.

వెంకట్రావు చిరునవ్వు మాయమైంది.

దూరంగా వెళ్ళి మళ్ళీ ఏదో పని ఉన్నట్లు, వెనకవాళ్ళతో మాట్లాడా లన్నట్లు వెనక్కి తిరిగి చూసింది కనకం.

ఆమెలోంచి తనను అంత ఇదిగా కొత్తగా ఆకర్షిస్తున్న దేమిటో అర్థం కాలేదు కేశవులుకు. అయినా అతనికి మాత్రం తన బుర్రలో గొడవ ప్రారంభమయిందని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. సర్దుకొని చూసేటప్పటికి, ఎప్పుడు వెళ్ళిపోయాడో వెంకట్రావు అక్కడ లేడు.

* * *

బసవారెడ్డి ఇల్లు కేశవుల కంతకు ముందే తెలుసు. ఆ ఊరిలో ఉన్న ఐదుగురు గురు మోతుబరులలో అతనొకడు.

'తనకూ, అతని కూతురికీ సంబంధం జరిగే విషయమేనా?' కేశవులును కలవరపరుస్తున్న విషయం ఇది. అయితే 'ఛాలెంజి' చేస్తున్నట్లున్న కనకం ధోరణిని వదులుకోవడానికి అతని మనసొప్పడం లేదు.

ఆ రోజు ఆదివారం. సాయంత్రం అయిదు గంటలకే బడ్డీకొట్టు కట్టేసి షికారుకు బయలుదేరాడు కేశవులు. అతని కాళ్ళు ఆ వైపే లాక్కువెళ్ళాయి.

బసవారెడ్డిది చాలా పెద్ద డాబా ఇల్లు. రోడ్డుపక్కనే. . . ముందు ఆవరణలోని పూలమొక్కలతో ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఆ డాబా దాటాక రైలుకట్ట. ఆ వెనకాల పొలాలు. రైలుకట్టమీద నుండి చూస్తే బసవారెడ్డి డాబా ఇంటి వెనకాల పెద్ద మామిడితోట కనబడుతుంది.

రైలుకట్టమీదనుండి దూరంగా కనబడుతున్న సూర్యాస్తమయ సుందర దృశ్యాన్ని, గూళ్ళకు చేరుకోవడానికి పోతున్న పక్షుల గుంపులను, పచ్చని పొలాలను చూస్తూ పరవశమవుతున్నాడు కేశవులు.

మోహానికి కుంకుమ పులిమి

# కాలిన గాయాలకు టీకా మందు

బ్రాంగా ఒళ్లు కాలినవారికి అందువల్ల మరణం సంభవించకుండా కాపాడగల ఒక కొత్త రకం టీకామందును అమెరికాలో పరిశోధకులు రూపొందించారు.

యాంటి బయోటిక్ ఔషధాలకు కుదరని కొన్ని వ్యాధులకుకూడా ఇది పని చేయవచ్చు నంటున్నారు. ఇది ఇంకా ప్రయోగదశలో ఉన్నది.

62 మంది రోగులకు ఈ మందు వాడి చూచినమీదట, కాల్పులవల్ల మరణాలను ఈ ఔషధం చాలవరకు తగ్గించగలదని తేలిందని సిన్సినాటి వైద్య కళాశాలకు చెందిన డాక్టర్ కెనెత్ ఇ. షెమ్మర్ చెప్పారు.

32 మంది రోగులకు ఒళ్లు కాలిన మొదటి ఆరు రోజులలో ఈ మందు వాడి, ఆ తరవాత నాలుగు రోజులకూ, వారాని కొకసారి చొప్పున ఇచ్చి చూచారు. వీరిలో ఎవరూకూడా సూడో—మొనాస్ అనే క్రిములవల్ల మరణించలేదు. ఇదివరలో ఇట్లా ఒళ్లు కాలి ఈ క్రిములవల్ల మరణించేవారి సంఖ్య 18 శాతం ఉంటుండేదని డాక్టర్ షెమ్మర్ చెప్పాడు.

డెట్రాయిట్‌లో పార్క్, డేవిస్ అండ్ కంపెనీ వారు ఈ ఔషధం తయారు చేశారు.

ఈ మందు ఇచ్చిన 62 మంది రోగుల లోనూ ఇది యాంటీబాడీల ఉత్పత్తిని ప్రేరేపించింది. ఈ యాంటీబాడీ పదార్థం విషక్రిములను సంహరిస్తుంది.

## టూకీ సైన్సు వార్తలు:

అమెరికాలో అణు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు బాగా విస్తరిస్తున్నాయి. ఇప్పుడు 15 అణు విద్యుచ్ఛక్తి ఉత్పాదన యంత్రాలు దేశంలో పనిచేస్తున్నాయి. మరి 48 యంత్రా నిర్మాణంలో ఉన్నాయి. ఇంకా 41 యంత్రాల నిర్మాణానికి పథకాలు రూపొందుతున్నాయి.

పారిశ్రామిక ఉపయోగానికి పనికివచ్చే శక్తివంతమైన సంక్షిప్త లేజర్ సాధనం ఒక దానిని అమెరికాలో నిర్మించారు. ఇది మామూలు మేజాబల్ల సైజులో ఉంటుంది. ఇది 1000 వాట్ల శక్తిగల కాంతిపుంజాన్ని జనింప చేయ గలదు. కొత్త, డ్రిల్లింగు, అతుకులు పెట్టటం (వెల్డింగు) వంటి పనులకు ఇది చాల ఉపయోగం.

ఇప్పటి ఇంత శక్తిగల లేజర్ సైజు కనీసం 60 అడుగుల పొడవు ఉంటుంది.

* * *

ఉష్ణమండల వాతావరణ పరిశోధనలు జరుపుతున్న అమెరికన్ శాస్త్రజ్ఞులు కొందరు కరీబియన్ సముద్రంలో తుఫానుల పుట్టుక మూలాలకు కీలక మేమిటో తెలుసుకున్నామంటున్నారు.

మధ్య ఆఫ్రికాలో ఒక చోట జనించే విచిత్రమైన వాతావరణ కల్లోలం కారణంగా తుఫానులు పుడుతూ ఉండవచ్చునని డాక్టర్ జోకిమ్ పి. క్యూట్నర్ అనే శాస్త్రవేత్త చెబుతున్నారు.

* * *

కాన్సర్ చికిత్సకు ఒక కొత్త పద్ధతిని అమెరికన్ డాక్టర్ ఒకరు కనిపెట్టారు. ఈ పద్ధతిలో ఔషధ చికిత్సతోపాటు, శరీర ఉష్ణాన్ని చల్లబరిచే మార్గం అనుసరిస్తారు.

ఈ పద్ధతిద్వారా కొన్ని జంతువులలో విష కణాతులు కరిగిపోయేలాగా తాను చేయగలిగినట్లు డాక్టర్ వాజన్ పాపొవిచ్ అనే ఆయన చెప్పారు.

ఈ పద్ధతిలో కాన్సర్ గ్రంథి మామూలు ఉష్ణోగ్రతలోనే ఉండేలా చేసి శరీర ఉష్ణోగ్రతను 40 డిగ్రీల (ఫారెన్‌హైట్) కు చల్లబరుస్తారు. ఆ సమయంలో కాన్సర్ ఔషధం రక్తప్రసారంలోకి ఎక్కిస్తారు.

ఇందువల్ల రక్తం వెచ్చగా ఉండే కాన్సర్ గ్రంథిలోకి మామూలు కంటే చాల వేగంగా చల్లని శరీరంలోనించి ప్రవహిస్తుంటుందనీ, కనక ఔషధం రోగంమీద గట్టిగా పనిచేస్తుందని ఎమోరి (అట్లాంటా) విశ్వవిద్యాలయానికి చెందిన ఈ శాస్త్రవేత్త చెబుతున్నారు. ★

మస్తున్నట్టు అరుణబింబాన్ని చూడగానే అతనికి కనకం జ్ఞాపకం వచ్చి ఆ డాబా వైపు తిరిగి చూశాడు.

ఎవరదీ?. . . కనకమే. . .

తన వైపే చూస్తూ, తోటవైపు చూస్తూ సైగలు చేస్తున్న కనకాన్ని చూడగానే కేశవులుకు కాస్త గాభరా అయింది. కళ్లు నులుముకొని చూశాడు. సందేహం లేదు. కనకమే! అతన్ని రమ్మంటూ చేతులు తిప్పుతోంది.

'ఎవరూ చూడడంలేదుగదా' అనుకొని చుట్టూ జంకుతూ చూశాడు. 'ఛ. . . ఆడది పిలుస్తుంటే ఏమిటీ వెధవ భయం?' అతని మగతనం సవాలు చేసింది. మెల్లగా రైలుకట్ట దిగి, గుబురుగా ఉన్న ఆ తోట పక్కకే చేరుకొని అటూ ఇటూ చూడసాగాడు కేశవులు.

అతనికంటే ముందుగా ఎప్పుడు వచ్చిందో, కాస్త దారి కనబడుతున్న చోటువైపు చూపిస్తూ, అటువైపుగా రమ్మని సైగ చేసింది కనకం.

ఒకపక్క మనసు తడబడుతున్నా, కలవరపాటు కనబడనీయకుండా తోట లోపలికి అడుగు పెట్టాడు.

ఆ చెట్లచాటున బయటి ప్రపంచాన్ని చూడడం కష్టం.

"మీ దృష్టి మళ్లించడానికి నేను చాలా అవస్థపడ్డాను" అంది. అంటూ తననే చూస్తున్న కేశవులును చూసి, నవ్వుతూ తల దించుకుంది.

అతని కేం చెప్పాలో అర్థం కాలేదు. ఆమెవైపే చూడసాగాడు. గాలి చల్లగా వీస్తోంది. అతని మనస్సంతా గజిబిజిగా ఉంది.

"ఎందుకు పిలిచావు?" అడిగాడతను. 'వెధవ ప్రశ్న వేశా'వంది అతని మనస్సు.

ఆమె మళ్లీ తలఎత్తి అతన్ని చూసి నవ్వింది.

కనకం అందంలోని ఆకర్షణ తనను పిచ్చివాణ్ణి చేస్తోంది. పిచ్చివాడై తనే మన్నా చేసేస్తాడేమోనని అతని భయం. కాని ఏదైనా చేయాలనే ఆరాటం.

అకస్మాత్తుగా ఆమె చెయ్యి పట్టుకున్నాడు కేశవులు. చెయ్యి లాక్కుంటుందనుకున్నాడు.

కనకం ధైర్యం కలది. ధైర్యం లేనిది కేశవులికే.

* * *

జగన్నాథపురంలో ఎన్నికల హడావిడి ప్రారంభమైంది. కామందులంతా కలిసి తాము ఎలా ఆడమంటే అలా ఆడే బొమ్మలాంటి మనిషిని, గురునాథం అనే ప్రబుద్ధుణ్ణి నిలబెట్టి, అందరూ తీవ్రమైన ప్రచారం చేయడం మొదలు పెట్టారు. సరాసరి గురునాథం ఒకనా రెడ్డికి ఒక దూరపుబంధువుకూడా కావడం వలన, అతనూ, అతని కొడుకు వీరారెడ్డి అన్ని రంగాల్లోనూ ముందు ఉండసాగారు. ఇచ్చినట్లు ఇవ్వడం, మళ్లీ వాటిని నేర్పుగా పుచ్చుకోవడం వంటి విద్యల్లో తండ్రీకొడుకులు ఘనులన్న సంగతి ఊళ్లోవాళ్లకు బాగా తెలుసు. అందుకోసమూ వీరారెడ్డికి తన కండబలం మీద ఎక్కువగా నమ్మకం ఉంది. ధనబలం, కండబలం అధికంగా ఉన్న మనిషికి పల్లెటూళ్లలో తప్పనిసరిగా కొంత ప్రాముఖ్యం ఉండి తీరుతుంది.

పెళ్లి చర్యల్ని ఎప్పుడూ నిరసించే వెంకట్రావు తనూ అభ్యర్థిగా ఎన్నికలలో నిలబడ్డాడు.

గురునాథం వెనకాల కామందులు నోట్లు వెదజల్లుతున్నారు. ఎన్నెన్నో రకాలుగా ప్రచారం చేస్తున్నారు.

వెంకట్రావు తరఫున ఏ పటాటోపమూ లేదు. తన సేవ, తన స్వభావము అందరికీ తెలుసునవే విశ్వాసం అతని నలాంటి ప్రచార ధోరణులకువిముఖుడుగా చేసింది.

ఆ రోజు కేశవులు బడ్డీకొట్టు ముందు గురునాథం తాలూకు గుంపు వచ్చింది. దానికి నాయకుడు వీరారెడ్డి.

ఇష్టం లేకపోయినప్పటికీ కనకాన్ని దక్కించుకోవడానికైనా వాళ్ల అన్న వీరారెడ్డితో మంచిగా ఉండడం మంచి దనుకున్నాడు కేశవులు.

"ఏమోయ్, కేశవులూ, గుర్తు పెట్టుకో. . . గురునాథం మనవాడు. పెద్దపులి గుర్తు. మర్చిపోకు. . . ఏమంటావ్?" ఛాతీ విరుచుకుని, మీసం తిప్పుతూ హుందాగా అడిగాడు వీరారెడ్డి.

"మీరు చెప్పాలటండీ. . . నా ఓటు మీ లెక్కలో వేసుకోండి. . ."

అతని కొకటీ, గురునాథాని కొకటీ— రెండు సోడాలు కొట్టి ఇచ్చాడు కేశవులు.

"చూడు... ఆ వెంకట్రావున్నాడే... వా డొట్టి పనికిమాలినవాడు" అన్నాడు వీరారెడ్డి వికటంగా నవ్వుతూ.

"అవునండి మరి..." కేశవులు ఇద్దర్నీ లోలోపల తిట్టుకొంటూ అన్నాడు.

అప్పుడే కొట్టుదగ్గరికి వస్తున్న వెంకట్రావును చూసి వీరారెడ్డి

అలా అన్నాడని కేశవులు ఊహించలేక పోయాడు.

వాళ్లటువైపు మళ్లగా ఇటు తిరిగి, జోరుగా వెళ్లిపోతూన్న వెంకట్రావును చూసి కేశవులు ఉలిక్కిపడ్డాడు.

"వెంకట్రావుగారూ... వెంకట్రావు గారూ..." గట్టిగా పిలిచాడు. అతను వినిపించుకోకుండానే వెళ్లిపోయాడు.

'అపార్థం చేసుకున్నాడు... పాపం...' కేశవులు ఉసూరుమనుకొని వెళ్ళిపోయాడు.

* * *

డబ్బుతో మనుష్యులను కొనొచ్చని మరోసారి రుజువైంది. ఎన్నికలో వెంకట్రావే గెలిచాడు. కామందులంతా నిప్పుతొక్కిన కోతుల్లా గంతులు వేశారు. బసవారెడ్డి, వీరారెడ్ల సంగతి చెప్ప నవసరమే లేదు. ప్రజాసమూహానికి జడిసి, ఊరుకోవడమే మంచిదనుకున్నారు.

* * *

ఆ రోజు పున్నమి.

తోటలో వెన్నెల విరగ కాస్తూంది.

తాణాలో పది గంటల అవ్వానికి ఉలిక్కిపడ్డాడు కేశవులు.

"ఒకరి మొహాలు ఒకరు చూసు కొంటూ ఎన్నాళ్ళిలా చాటుగా కలుసు కోవడం ... లాభం లేదు, కనకం. నేను మీ నాన్నతోనూ, అన్నయ్యతోనూ... రేపు మాట్లాడాలనుకొంటున్నాను" అన్నాడు కేశవులు.

"వాళ్ళ నిన్నేమంటారోనని భయంగా ఉంది, కేశవులూ" ... మెల్లగా అంది కనకం.

"వాళ్లను నువ్వు ఎదిరించలేవూ?" కేశవులు ప్రశ్న.

ఆమె మొహంలో నీడలు అలుము కున్నాయి.

"ఎవర్నీ అడక్కుండా తనను పెండ్లాడ డానికి ధైర్యం ఉంది. ఈ సంగతి తండ్రికీ, అన్నకీ చెప్పడానికి భయం" నవ్వుకున్నాడు కేశవులు.

"ఇప్పు డేమయిందనీ?" ప్రసంగం మార్చడానికి ప్రయత్నించింది కనకం.

"ఏదైనా పొరబాటు జరిగితే..."

ప్రపంచానికి, ప్రకృతికి అర్థం చెప్పలేక పోయినా, వాటికీ, మనిషికీ ఉన్న సంబంధం గురించి కాస్త ఆలోచించగల జ్ఞానం ఉంది కేశవులుకు.

"పొరబాటేమిటి," అతని తొడపై తల ఉంచి ఏమీ తెలియనట్లు అమాయికంగా కళ్లు తిప్పుతూ అంది కనకం. ఆ చూపుల్లో ఆశ... ఇంకా ఏదో 'కాంక్ష' ఉంది. గాలికి తొలగిపోయిన పైట ఆమె సరిచేసే స్థితిలో లేదు. వెన్నెల్లో, వణుకుతున్న ఆమె పెదాలలో సప్తస్వరాల కలితమైన మధురగానం.

కనకాన్ని గాఢంగా కౌగలించుకొని, ఆమె పెదాలపై బలంగా ముద్దు పెట్టు కున్నాడు. ఆమె అతన్ని లతలా పెనవేసు కుంది. ఆమెలోని వెచ్చని ఊపిరి.

మబ్బుచాటునున్నంత చంద్రుడు తొంగిచూస్తూ మురుస్తున్నాడు.

వెన్నెల్ని చీల్చుకొంటూ "అమ్మో" అన్న కేక తీవ్రంగా వినిపించింది. కేశవులు కనకాన్ని విడిపించుకున్నాడు.

"ఏమిటి?" అంది కనకం ఆత్రంగా.

"ఏమో... ఎక్కడో దెబ్బలాట జరుగుతున్నట్లుంది."

"వద్దు... నువ్వు మాత్రం అక్కడికి వెళ్లొద్దు." వెళ్లడానికి ఉద్యుక్తు డవుతున్న అతన్ని ఆపడానికి ప్రయత్నిం చింది కనకం.

కేశవులు వినిపించుకోలేదు. అతని మనసులో తీవ్రమైన ఆందోళన. కేకలు వినవచ్చినవేపు పరుగెత్తాడు.

కాలువ దిగుతున్న అతనికి దూరంగా ఇద్దరు వ్యక్తులు కనిపించారు. క్రింద పడి ఉన్న ఒక వ్యక్తిని కొట్ట డానికి, రెండో వ్యక్తి కర్ర పైకెత్తు తున్నాడు. అడుగుల చప్పుడు విని తిరిగి చూశాడు.

అతను వీరారెడ్డి... కనకం అన్న. క్రింద స్పృహ తప్పి ఉన్నాడు వెంకట్రావు. అతని తలపై నుండి రక్తం. అదేపనిగా కారుతూంది.

"వీరారెడ్డీ ... ఎంత పని చేశావ్ ..." ఇంకా ఏదో మాట్లాడుతూ వెంకట్రావును సమీపించబోతున్న కేశవులును వీరారెడ్డి బలంగా పట్టుకొని వాళ్లింట్లోకి లాక్కుపోయాడు. అతని దేహదారుఢ్యం ముందు కేశవులు ఎలకలా గిజగిజలాడుతున్నాడు. బలంగా విడిపించు కోవడానికి ప్రయత్నించసాగాడు కేశవులు.

ఇంట్లోంచి కనకం వచ్చి ఆందోళ నగా వాళ్లిద్దర్నీ చూడసాగింది.

"వీరారెడ్డీ... నువ్వు చేసింది అన్యాయం ... ఘోరం..."

"ష్... కేశవులూ... గట్టిగా అరవకు. నేను వాడిని కొట్టడం నువ్వొక్క డివే చూశావు. గప్‌చిప్‌గా ఉండిపో. వాడి వలాగే రక్తపుమడుగులో చావని... మా కామందుల పీడ వదులుతుంది.

* * *

"కేం కావాలన్నా ఇస్తాను."

"వీరారెడ్డీ..." కేశవులు కంఠం ఆవేశపూరితమైంది. "నువ్వు చేసిన పాపంలో పాలుపంచుకోమంటావా?... ఒక మంచివాడు చచ్చిపోతూంటే...చూస్తూ ఊరుకోమంటావా... ఇదేం న్యాయం?"

"ఓ... నీ బోడిన్యాయానికి సంతోషించాంలే... చాటుగా తోటలోకి వచ్చి పెళ్లికాని పిల్లతో కులకాలనుకోవడం న్యాయమేంటి?... వెంకట్రావు కోసం... ఈ వేళ మాటేసినప్పుడు మీ ఇద్దరి సంగతి చూడలేదనుకున్నావా... సరే... అయిందేదో అయింది. ఏ సంగతి బయటికి పొక్కనీయకు. ఎా చెల్లెల్నిచ్చి ... నీకు పెళ్లి చేస్తాను... సరేనా..."

కనకం మొహం వికసించింది

"ఛీ... నువ్వు నెయ్యి చెప్పు... నన్నాపలేవు. నీతో మాట్లాడుతూ ఉంటే వెంకట్రావును చంపిన పాపం నాకూ తగులుతుంది. అతన్ని చావనియ్యను"

వీరారెడ్డి ని విడిపించుకోవడానికి పెనుగులాడసాగాడు కేశవులు.

వీరారెడ్డి సైగ చూసి కనకం కేశవులు దగ్గరికి వచ్చి ప్రతిమిలాడ సాగింది. "అన్న చెప్పినట్లు విను, కేశవులూ... వా డెలా పోతే ఏం... మనిద్దరికీ... అన్న..."

'కనకం...తనదని భావించిన కనకం... కేవలం స్వార్థం కోసం ఒక మనిషి చస్తూంటే చూస్తూ ఊరుకోమం టూంది. అబ్బా... స్త్రీ ఇంత ఘోరంగాకూడా ప్రవర్తించగలదా?'

అసహ్యం రౌద్రంతో పోటీ పడింది. ఒక్కసారిగా విదుచుకుపడ్డాడు కేశవులు. అతని తోపుకు వీరారెడ్డి కింద పడ్డాడు.

పరిగెత్తుకుంటూ బయటికి వచ్చాడు కేశవులు.

వెంకట్రావును భుజంపై వేసుకొని శక్తికొలదీ పరిగెత్తసాగాడు డాక్టర్ రామారావు గారింటివేపు.

రక్తం విపరీతంగా కారుతూంది. కేశవులు బట్టలు రక్తమయం కాసాగాయి.

ఇంకో పది అడుగులు వేస్తే డాక్టర్ గారి ఇల్లు.

---

అగ్రహారాదేశాలకు బానిసకాని వ్యక్తిని నాకు చూపించండి. అతన్ని నా హృదయాంతరాళంలో భద్రంగా దాచుకుంటాను.

—షేక్‌స్పియర్


సహనంతో సాగించే నిరీక్షణ, కృషివల్ల కలిగిన సాధనకంటె మించిన దేదీ లేదు.

—జె. జి. హాలండ్

---

వెలుగు నీడలు

చిత్రం—కొరసాల సీతారామస్వామి (తాళ్లరేవు)



బలం పుంజుకొని అడుగులు వేయ సాగాడు కేశవులు.

వెనకాల కారు హారన్.

అతను ఆగాడు. సబ్-ఇన్‌స్పెక్టరు, పోలీసులు జీపు దిగారు. వాళ్లతో పాటే వీరారెడ్డి కూడా.

"ఇడే, సార్... బడితెతో... అన్నా గారి. . . నేను చూసి కేకలు వేయగానే అలా మోసుకొంటూ పారిపోతున్నాడు." వీరారెడ్డి కూడా ధైర్యంగా మాట్లాడ గలడు.

"సబ్-ఇన్‌స్పెక్టర్‌గారూ... మీరు దయచేసి ఈయన్ని డాక్టర్ దగ్గిరికి తీసుకువెళ్లనీయండి... ఆ తరవాత అన్నీ మాట్లాడుకోవచ్చు" కేశవులు దీనంగా అర్థించాడు.

"ఓహో. . . ఎంత నైస్‌గా కొస్తున్నాడో చూడండి, సార్... చావబాది. . . డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తున్నాడట. . . మీరు నమ్ముతారని. . ."

కేశవులు ఆ మాట లేమీ లెక్కచేయ లేదు. డాక్టర్ ఇంటివేపు గబగబా అడుగులు వేసి తలుపు తట్టాడు.

లోపలకు రాగానే వెంకట్రావును స్ట్రెచర్‌పై పడుకోబెట్టించి ఆత్రంగా నాడి చూశారు డాక్టరుగారు. ఆయన మొహంలో ఆశారేఖ మెరిసింది. "భయం లే"దని కేశవులుకు చెబుతూ వెంటనే వెంకట్రావు చికిత్సా కార్య క్రమంలో మునిగిపోయారు.

"తన కష్టం ఫలించింది." చేతులతో చెమట్లు తుడుచుకొని బయటికి వచ్చాడు కేశవులు.

"వెంకట్రావు... నీకు డబ్బు బాకీ ఉన్న సంగతి నిజమేనా?" సబ్-ఇన్‌స్పెక్టర్ ప్రశ్న.

కేశవులు జవాబు చెప్పబోతున్నాడు.

చట్టం... ఆ ఛాన్సు మాట్లాడనివ్వదు.

* * *

కేశవులుకూ, వెంకట్రావుకూ విరోధ ముందనడానికి వెంకట్రావును వాళ్ల ఎదుట కేశవులు తిట్టాడంటూ చెప్పడానికి సాక్షులు వచ్చారు. గురునాథం అంటే అభిమానం ఉన్న కేశవులుకు ఎన్నికలలో గురునాథం ఓడిపోవడంవలన వెంకట్రావుపై కసి పెంచుకున్నాడని సృష్టించి చెప్పడానికి మరికొందరు వచ్చారు. వెంకట్రావు తనకు బాకీ ఉన్నాడని చెప్పడానికి కేశవులే సాక్ష్యం. ఇకపోతే. . . వెంకట్రావును కర్రతో కొట్టి చంపడానికి కేశవులు ప్రయత్నించడం వీరారెడ్డి కళ్లారా చూశాడు! కేశవులే తప్పించుకోవడానికి వెంకట్రావును డాక్టర్ దగ్గిరికి మోసు కెళ్లినట్లు, నటించినట్లు పోలీసువారి కథనం.



మొక్కలూ — మొగ్గా

ఫోటో — ఆర్. ఎమ్. వరప్రసాదరావు

(గుంటూరు)

కేశవులుకు. తనకు ప్రత్యేకించి విరోధం లేదని, ఎలక్షన్లలో తన పట్ల మాత్రం కేశవులు విముఖత చూపించాడని, అయితే, ఊళ్లో చాలామందికి తన పట్ల విరోధం ఉందని, తనకు దెబ్బ వెనకనుంచి తగిలింది కాబట్టి. తనను ఎవరు కొట్టింది నిర్ధారించి చెప్పలేనని వెంకట్రావు చెప్పాడు.

కేశవులు పక్కన నిలబడడానికి ఎవరూ ముందుకు రాలేదు. 'తనది' అనుకున్నది కూడా అతనికి భ్రమే అయింది ... న్యాయస్థానం తూకంలో అతనికి డిఫెన్సు బరువు చాలలేదు.

* * *

ఏదో చురుక్కుమన్నట్లు పైకి లేచాడు కేశవులు.

దోమల సంగీతంలో మార్పు లేదు. చుట్టూ చీకటి.

గతం ఎంత మసకగా ఉంది!

ఆ మసకలోనూ ఏదో తృప్తి ఉందని పించింది కేశవులుకు.

'చేయని నేరానికి తాను పొందుతున్న శిక్ష కేవలం అయిదు సంవత్సరాలు మాత్రమే. కాని తానా సమయంలో

---

నైతిక విలువలు పెంచే ఔషధంగా దురదృష్టాల్ని స్వర్గం మనకు పంపిస్తూ ఉంటుంది.

—లేడి బ్లెసింగ్టన్

మందహాసం చిందిస్తూ తుఫాన్‌కు పుట్టిన పుత్రికే ఇంద్ర ధనుస్సు.

—కోల్టన్

---

వెంకట్రావు మరణానికి కారణ భూతుడై తన మనస్సాక్షికి విరుద్ధంగా ప్రవర్తించి ఉంటే ... చిత్ర వధ చేస్తూ ఉండే మనసుతో జీవితాంతమూ శిక్ష అనుభవించవలసివచ్చేది. అటాంటి గొప్ప నేరం నుండి విముక్తి పొందినందుకు ఈ చీకటిలోకంలో తనను తానే మెచ్చుకోవాలి.'

కేశవులు బద్ధకంగా లేచి బైలు కటకటాలలోంచి బయటికి చూశాడు.

అంతటా నిశ్శబ్దం ... చీకటి ... ఆపైన ... సుదూరంగా ... మంచితనానికి, మమతకు నిలయమైన మరో ప్రపంచానికి ... అడ్డంగా నిలబడి నట్లున్న నీలాకాశాన్ని, అందులో నిజాయితీపరుని ఆశల్లా మెరుస్తున్న తారకల తోరణాలను చూస్తూ ఒక్క క్షణం నిర్లిప్తతతో తనలో తాను నవ్వుకున్నాడు కేశవులు. ★